क्रोध का कोई न कोई कारण अवश्य होता है। यदि इस कारण को समझ लिया जाए तो क्रोध का समाधान सरलता से किया जा सकता है तथा क्रोध आने पर उससे आसानी से निपटा जा सकता है। यदि आप किसी को कोई कार्य सौम्पते हैं और वह आपकी अपेक्षा के अनुसार कार्य नहीं करता अथवा समय पर नहीं करता तो क्रोध स्वाभाविक है लेकिन क्रोध करने से दूसरा व्यक्ति आपकी इच्छानुसार कार्य कर पाए यह ज़रूरी तो नहीं। यहाँ स्थितियों में परिवर्तन करना अनिवार्य है। स्वयं उस कार्य को पूर्ण करने के लिए तत्पर और अग्रसर हो जाइए। कार्य पूर्ण होने जो सन्तुष्टि मिलेगी उससे क्रोध स्वतःसमाप्त हो जाएगा। क्रोध से बचने के लिए या तो असीम धैर्य उत्पन्न कीजिए अथवा दूसरों से अपेक्षा करना छोड़ दीजिए। जो हो रहा है जिस ढंग से हो रहा है उसे स्वीकार कीजिए अथवा स्वयं आगे बढ़कर हर काम को अपने हाथों में ल लीजिए। हर कार्य को स्वयं करना सम्भव नहीं अतः अपने दृष्टि कोण में परिवर्तन अनिवार्य है। जब बाक़ी लोग इन स्थितियों में क्रोधित नहीं होते तो आप क्यों हो रहे हैं ? यह प्रश्न विचारणीय है। इन्ही प्रश्नों के उत्तर में छिपा है क्रोध का समाधान। क्रोध के दुष्प्रभाव से बचने अथवा उसका रूपान्तरण करने के कुछ उपाय देखिए :

- ❑ क्रोध की अवस्था में क्रोध की तीव्रता को यथासम्भव कम करने का प्रयास कीजिए।
- ❑ क्रोध आने की अवस्था में फ़ौरन प्रतिक्रिया न करें अपितु थोड़ा समय बीत जाने दें। इससे क्रोध की तीव्रता भी कम हो जाएगी और कुछ देर बाद आप अपनी बात भी पूरी शिद्दत से सन्तुलित रूप में रख सकेंगे।
- ❑ कई बार हमें पता चल जाता है कि क्रोध आने वाला है और ऐसी स्थिति में हम उसको रोक सकते हैं या कम से कम नियन्त्रित अवश्य कर सकते हैं लेकिन हमारे अन्दर एक भाव ये भी कामकरता है कि यदि इसी समय

उचित उत्तर नहीं दिया गया तो लोग मुझे कमज़ोर समझेंगे । वास्तव में क्रोध करना कमज़ोरी है न कि उसको नियन्त्रित या स्थगित करना । उचित उत्तर वास्तव में क्रोध को नियन्त्रित करके ही दिया जा सकता है ।

❑ क्रकोध आने परस्वयं का अवलोकन करें । क्रोध क्यों उत्पन्न हो रहा है तथा कैसे उत्पन्न हो रहा है और इसका शरीर और मन पर क्या प्रभाव पड़ रहा है इसको खोजने का प्रयास करें । इस प्रयास में क्रोध धीरे-धीरे स्वतः समाप्त हो जाएगा । यह क्रोध का रूपान्तरण है । एक नकारात्मक भाव अथवा विकृत मनोभाव को ध्यानावस्था में बदलने की प्रक्रिया है ।

❑ ध्यान को क्रोध के स्थान अथवा वस्तु से हटाकर अन्यत्र ले जाने का प्रयास करें । इसके लिए आँखें बन्द करके पहले खूब गहरे-गहरे सांस लेने और छोड़ने का अभ्यास करें । फिर ध्यान को सांसों के आवागमन का अवलोकन करने पर लगादें और तत्पश्चात किसी ऐसी वस्तु अथवा स्थान पर जो आपको अच्छी लगती हो । यह भी ध्यान द्वारा क्रोध के रूपान्तरण की ही प्रक्रिया है यह ।

❑ क्रोध के दुष्प्रभाव से बचने के लिए क्रोध के स्थान अथवा व्यक्ति से दूर चले जाना भी एक तरीक़ा है । यो तो स्थान बदलें या मन के भाव । मन को क्रोध के उद्गम से दूर अन्यत्र ले जाएँ । क्रोध को किसी व्यक्ति पर उतारने की बजाय किसी भौतिक वस्तु पर उतार दीजिए ।

❑ क्रोध प्रकट करने कर एक तरीका है अवसरानुकूल कोई शेर, दोहा, लोकोक्ति अथवा चुटकुला सुनाना । इससे आपका क्रोध भी शान्त हो जाएगा और अगले पर प्रकट भी ।

❑ क्रोध की अवस्था में पानी पीना, गिनती गिनना या उलटी गिनती गिनना या कोई कविता दोहराना भी अच्छा उपचार है ।

❑ जो व्यक्ति जितना अधिक सर्जनात्मक होगा उतना ही शान्त होगा और शान्त व्यक्ति को क्रोध कहाँ ? स्वयं को व्यस्त रखिए और अपनी सर्जनात्मकता का निरन्तर विकास करते रहिए । नए-नए विषयों और कलाओं पर हाथ आज़माएँ । स्वाध्याय, पठन-पाठन, लेखन, संगीत आदि सब आपके क्रोध को रचनात्मकता में परिवर्तित कर देंगे ।

❑ हास्य में न केवल उपचारक शक्ति होती है अपितु हास्य क्रोध से भी दूर रखता है । क्रोध से बचने के लिए हास्य फ़िल्में देखना, हल्का-फुल्का मनोरन्जक या प्रेरणास्पद साहित्य पढ़ना भी अच्छा है ।

यदि हम ध्यानपूर्व देखें तो सभी उपाय कमोबेश एक ही तत्त्व पर आधारित हैं और वह है ध्यान का परिवर्तन । ध्यान परिवर्तन द्वारा भावों का परिवर्तन और ध्यान का परिवर्तन या भावों का परिवर्तन तभी सम्भव है जब हम शान्त-स्थिर हों और इसके लिए ज़रूरी है व्यायाम और ध्यान-साधना । जितना हम भौतिक रूप से स्वस्थ होंगे उतने ही शान्त-स्थिर रह कर क्रोध के आवेग से बच सकेंगे । शरीर और मन दोनों के स्वस्थ होने पर क्रोध की अधिकता का प्रश्न ही नहीं उठता ।

क्रोध न आना अच्छी बात है पर यदि क्रोध आने पर आप उसे सही रूप में व्यक्त नहीं करते तो यह स्थिति आपके स्वास्थ्य के लिए बेहद ख़राब हो सकती है अतः उचित रीति से क्रोध कीजिए तथा क्रोध प्रकट करने के बाद आप उसे मन से निकाल भी दीजिए अन्यथा यह स्थिति आपके लिए घातक हो सकती है । यदि आपको क्रोध नहीं आता तो यह सात्त्विक अवस्था है । आपको क्रोध आता है और क्रोध आने पर उसे व्यक्त तो करते हैं पर मन में क्रोध का भाव नहीं रहने देते तो ये राजसिक अवस्था है लेकिन यदि क्रोध आने पर उसको प्रकट करें या न करें पर मन से क्रोध के भाव नहीं जाते तो ये तामसिक अवस्था है जो सर्वाधिक घातक है । मन में व्याप्त घातक मनोभाव ही हमारे अनेक रोगों के लिए उत्तरदायी हैं अतः घातक मनोभावों से मुक्ति ही वास्तविक उपचार है । क्रोध जैसे भाव का भी मन में व्याप्त रहना घातक है और इससे मुक्ति उपचार की प्रक्रिया ही है । बहुत ज़रूरी हो तभी क्रोध करें और वह भी बाहरी रूप से लेकिन मन में बिलकुल क्रोध न रखें ।

एक कथा याद आ रही है । किसी गाँव में एक साँप रहता था जो वहाँ से गुजरने वालों को काट लेता था । लोग उससे बहुत भयभीत रहते थे । गाँव के लोगों ने अपनी समस्या एक बुद्धिमान व्यक्ति के सामने रखी । उसने साँप को बुलाकर समझाया तो वह मान गया और उसने लोगों को काटना छोड़ दिया । अब लोग साँप से डरते नहीं थे बल्कि उसके साथ खेलते थे । खेल-खेल में लोगों ने उसके तंग करना शुरू का दिया । कोई उसे अपने गले में डाल लेता तो कोई कोड़े की तरह उससे दूसरे की पिटाई करता । साँप ने अपनी सारी व्यथा कह सुनाई । बुद्धिमान व्यक्ति ने कहा, "मैंने तुझे काटने के लिए मना किया था न कि फुँफकारने के लिए । किसी को काटना बुरी बात है पर अपने बचाव के लिए फुँफकारना भी ज़रूरी है ।" इसी प्रकार क्रोध कई बार अनिवार्य होता है पर मन में उसकी तीव्रता उचित नहीं । क्रध करो लेकिन उससे स्वयं का या दूसरों का अहित नहीं होना चाहिए । स्वयं का अहित भी बिल्कुल नहीं होना चाहिए और यह तभी सम्भव है जब क्रोध के प्रकटीकरण के बात क्रोध व्यक्ति के मनोभावों में व्याप्त न रहे । मल-मूत्र व अन्य दूषित पदार्थों तथा अन्य विकृत मनोभावों की तरह क्रोध को भी निकाल कर बाहर फेंक देना ही श्रेयस्कर है । मन में इसकी अत्यल्प मात्र भी नुक़्सान ही पहुँचाएगी ।

# ఆర్య సమాజ స్థాపన యొక్క ఉద్దేశ్యము

హిందీ మూలం :
శివకుమార్ శాస్త్రి, (ఎం.పి.)

తెలుగు అనువాదం :
ఆచార్య అరవింద శాస్త్రి

సనాతన వైదిక ధర్మము నుద్ధరించుటకు దయానంద సరస్వతి ఆర్య సమాజాన్ని స్థాపించాడు. సమంత వ్యామంతవ్య ప్రకాశములో ప్రారంభమందు ఋషి ఈ విధంగా వ్రాస్తాడు : "సర్వతంత్ర సిద్ధాంతము అనగా సార్వజనిక సామ్రాజ్య ధర్మమును అన్ని కాలాల్లో అందరూ స్వీకరిస్తూ వచ్చారు మరియు భవిష్యత్తులో స్వీకరిస్తారు కూడా. అందుకే దానిని సనాతన నిత్య ధర్మ మంటారు. బ్రహ్మ మొదలుకొని జైమిని ఋషి వరకు అంగీకరించిన ఈశ్వరాది పదార్థము లేవైతే ఉన్నవో వాటిని నేను కూడా అంగీకరిస్తాను. నేను ప్రకాశింపజేసే సామంత వ్యాన్ని సజ్జనులందరి ముందు ఉంచుతు న్నాను. ఏదో ఒక కొత్త కల్పన లేక మత మతాంతరము లను కొనసాగాచే ఉద్దేశ్యము నాకు లేశ మాత్రము కూడా లేదు". కాబట్టి ఋషి యొక్క సమస్త ప్రయత్నములు, ఆ సనాతన ధర్మము యొక్క శుద్ధ స్వరూపమును ప్రజలకు చెప్పాలని వారి తపన. దాని కొరకే వారు ఆర్య సమాజాన్ని స్థాపించారు.

ఋషి యొక్క సమయములో సనాతన ధర్మము యొక్క స్వరూపము అంధ విశ్వాసములు, అర్ధ రహితమైన పరంపరల రూపములో చిక్కుకొని పూర్తిగా గతి శూన్యమై పోయినది. వేదములో సనాతనము యొక్క పరిభాష ఈ విధంగా ఉన్నది :-

**"సనాతనమేన మాహురుతాద్యః స్యాత్ పునర్ణవః"** సృష్టి ఆరంభము నుండి ఉన్నది, పరిస్థితు లేర్పడినప్పుడు ఆ సమస్యల సమాధానము కొరకు **"పునర్ణవః"** పునః నవః మళ్ళీ కొత్త రూపము ధరించే క్షమత (సామర్థ్యము) కలిగినది సనాతనము అనబడుతుంది. ఏ ధర్మము నేటి సమస్యలకు సమాధానము ఇవ్వలేదో అది నేటి యుగములో జీవించే అధికారము కూడా కోల్పోతుంది. సనాతన ధర్మములో ప్రత్యేక సమస్యను పరిష్కరించ గలిగే సామర్థ్యము ఎల్లప్పుడు ఉండాలి. కాని 100 సంవత్సరాల పూర్వము ఈ సనాత ధర్మము యొక్క స్వరూపమెట్లుండెను? మరి దాని యొక్క ఈ స్వరూపము ఎప్పుడి నుండి వికృతమైనది ? దాని కొరకు మేము ఖ్యాతి గాంచిన వారి గ్రంథముల యొక్క సూచిన మీ ముందుంచుతున్నాము. దీని వలన ఆకాలములో సనాతన ధర్మము యొక్క రూపమెట్లుండెనో సరళంగా అర్థమగుతుంది.

ముస్లిముల ఆక్రమణ కాలంలో ఈ దేశంలో గొప్ప-గొప్ప దిగ్గజ ధార్మిక విద్వాంసులు ఉండిరి. ఆ సమయంలో కూడా అనేకులు శాస్త్రములు, స్మృతి గ్రంథము రచన మరియు భాష్యములు వ్రాయుటలో నిమగ్నమై ఉండిరి. దేశమును సంకటములు చుట్టుముట్టి నప్పుడు వారికి వాటితో పనిలేక పోయెది. వారు దానిని పట్టించుకునే వారు కారు. వారికి కేవలము పరలోక సాధనలోనే నిమిత్త ముండెడిది. ఎలాగంటే... మేధాతిథి 9వ శతాబ్దాములో మిథిలలో జన్మించారు. వారు మేధాతిథి భాష్యాన్ని వ్రాసారు. విజ్ఞానేశ్వర్ 11వ శతాబ్దములో కళ్యాణ్ వేదార్‌లో జన్మించారు. వారు "మితాక్షర"ను రచించారు. లక్ష్మీధర్ 12వ శతాబ్దములో కన్నౌజ్‌లో జన్మించారు. వారు స్మృతి కల్పతరు అనే గ్రంథాన్ని వ్రాసారు. 12వ శతాబ్దపు చివరలో హలాయుదుడు జన్మించాడు. అతడు బ్రాహ్మణ సర్వస్వమును రచించాడు. వీరి సమకాలికులే దక్షిణములో దేవబట్టు "స్మృతి చంద్రిక"ను వ్రాసాడు. 13వ శతాబ్దపు ఉత్తరార్ధములో దేవగిరిలో జన్మించారు. వీరు "చతుర్వర్గ చింతామణి" అనే పుస్తకాని రచించారు. 10వ శతాబ్దపు చివరలో కాశీలో కుల్లుక బట్టు ఉండేవాడు. అతడు "మన్వర్థ ముక్తావళి" పేరుతో మనుస్మృతిపై ప్రామాణిక టీక వ్రాసారు. 13వ శతాబ్దపు చివరలో మిథిలలో మిత్రోదయుడుతన పేరు తోనే ఒక గ్రంథము వ్రాసాడు. 14వ శతాబ్దములో మాధవాచార్యుడు విజయనగరంలో ఉన్నారు. వీరు "పరాశర మాధవమ్" గ్రంథాన్ని వాసారు. 11వ శతాబ్దపు నీలకంఠ్ అనే విద్వాంసుడు కోంకణ ప్రాంతంలో "మయూఖ" నామక గ్రంథాన్ని రచించాడు. 14వ శతాబ్దపు అంతములో కాశ్మీర్‌లో అపరార్కుడు తన పేరుతోనే మహత్వ పూర్ణ గ్రంథాన్ని రచించాడు. ఇతని కాలంలోనే బెంగాల్‌లో చండేశ్వరుడు "స్మృతి రత్నాకరము" రచించాడు. అదే సమయంలో బెంగాల్ ప్రాంతములో జీమూత వాహనుడు "ధర్మ రత్నము" రచించాడు. 16వ శతాబ్దములో బెంగాల్‌లో రఘునందనుడు "స్మృతి తత్వము" రచించాడు. అదే సమయంలో కాశీలో కమలాకర్ "నిర్ణయ సింధు" వ్రాసాడు. 17వ శతాబ్దములో కాశీలో రెండవ నీలకంఠుడు "భగవంత్ భాస్కర్" గ్రంథాన్ని వ్రాసాడు.

వీరి గ్రంథాలలో కొన్నింటికి మంచి ఆదరణ లభించినది. విద్వత్త దృష్టి కోణములో మేధా తిథి భాష్యమునకు చాలా ప్రశంస లభించింది. విజ్ఞానేశ్వరుని "మితాక్షర" మహారాష్ట్రలో హిందూ చట్టము రూపములో వ్యవహారంలో ఉండింది. చతుర్వర్గ చింతామణిలో హేమాద్రి గారు దానము, తార్థము మరియు మోక్షము వంటి విషయములో వచనాలను సంగ్రహించారు. కుల్లుక బట్టుని మనుస్మృతి టీకా సర్వాధిక ప్రసిద్ధమైనది. మాదవాచార్యుని "పరాశర మాధవునకు" స్మృతి కంటే ఎక్కువ ఆదరణ లభించినది.

కాని ఏ గ్రంథకారుడు కూడా యవనుల (ముస్లిముల) అత్యాచారముల వలన దేశములో సంభవించిన హాహాకారముల వర్ణన చేయ లేదు. అటువైపు ధ్యానము కూడా ఇవ్వ లేదు. ఏ కారణాల వల్ల, దోషాల వల్ల దేశము దేశము నష్ట, భ్రష్టమైనదో ప్రజలకు తెలుపుతూ అటువైపు వారి ధ్యానము నాకర్షించినచో బాగుండేది. ఇతర విద్వాంసుల విషయమును వదిలి పెట్టండి, అసలు ఆచార్య శంకరులు కూడా ఇటువైపు తన దృష్టి సారించ లేదు. శ్రీ శంకరాచార్యుల వారి జన్మమువారి శిష్యుల మతానుసారము-

నిధి భాగే భవన్ హయబ్దే, విభవే మాసి మాధవే।
**శుక్లె తిథౌ దశమ్యాంచ ।**
**శంకరాచార్యో దయః స్మృతః ॥**

అనగా కలియుగము యొక్క 3886 సంవత్సరములో విభు నామ సంవత్సరములో శుక్ల దశమి నాడు శంకరాచార్యుడు జన్మించాడు. ఈ లెక్క ననుసరించి ఆ సమయమున విక్రమ సంవత్ 845, శక సంవత్ 710, క్రీ.శ. 788 అయి ఉండెను. ఇదే విషయంలో

శంకర మందార సౌరభములో శ్రీ కంఠబట్టు ఈ విధంగా వ్రాస్తాడు–

**ప్రాసూత తిశ్య శరదార్మా మయాత వత్యామ్ ।
ఏకాద శాధిక శతేన చతుః సహస్త్రయామ్ ॥**

అనగా 111 తగ్గించి 4 వేల సంవత్సరము కలియుగము గడచిన తరువాత శంకరా చార్యుడు జన్మించాడు. ఈ లెక్కనను సరించి కూడా అదే సంవత్, క్రీస్తు శకము సరిపో తుంది. ఇక ఇతిహాసముపై దృష్టి సారించినచో క్రీ.శ. 712లో మహమ్మద్ బిన్ కాసిమ్ సింధు దేశపు రాజైన రాజా దాహర్‌పై ఆక్రమణ చేసి అధికారము కైవసముచేసికొని ముల్తాన్ వరకు దోచుకొని చాలా హింసాత్మక చర్యలు కావించి నాడు. అంతేగాక ముల్తాన్‌లోని సూర్య మందిరాన్ని కూడా ధ్వంసము చేశాడు. ఇక ఆచార్య శంకరునికి తనకంటే 75 సంవత్సర ములకు ముందు అనంభవము. ఆశ్చర్య కరమైన విషయమేమనగా అప్పటి ఆచార్యులు కూపమండూకులై (బావిలో కప్పల మాదిరిగా) దేశము యొక్క వర్తమాన పరిస్థితిని ఏ విధంగా సవరించాలి అనే విషయం పట్ల ఏమాత్రము ధ్యానము లేదు ? హిందువుల అస్పృశ్యత, స్త్రీల పట్ల హీనదృష్టి కలిగియుండు భావనను శంకరుల వారుకూడా అప్పుడు ప్రచలితమైయున్న రూఢి వాద వాదమును సమర్థించాడు. శూద్రుల విషయంలో వేద మును చదివే, వినే అధికారము ఎవరికు న్నది ? ఎవరికి లేదు అనే ఈ ప్రసంగ వివే చన యొక్క "శ్రవణాధ్యయన ప్రతి షేధాత్ స్మృలేశ్చ" అనే ఈ సూత్రముపై తన భావాలను ఇలా వ్రాస్తాడు–

"**అథాస్య వేదము పశృణ్వతస్త్రపు జతుభ్యామ్ శ్రోత్ర ప్రతి పూరణమ్ ఉచ్చారణే జిహ్వా భేదః ధారణే శరీర భేదః** ॥ అనగా ఒకవేళ శూద్రులు వేదమును వింటే సీసము మరియు లక్క కరిగించి వారి చెవులలో పోయ వలెను. ఒకవేళ ఉచరిస్తే నాలుక తెగగొట్ట వలెను ఇంకా వేదానుసారము వ్రత ధారణ చేసినచో శరీరాన్ని చీల్చి వేయ వలెను. అదే విధంగా స్త్రీల విషయంలో కూడా అప్పటి విద్యాహీనత వల్ల దూషితమైన భావజాలం ప్రవహిస్తుండేది. ఆచార్యుడు దీనినే ప్రబలంగా సమర్థించాడు. ఉదాహరణకు ఆచార్యుల ప్రశ్నోత్తరిని చూడండి–

1. ద్వారం కమేకం నరకస్య–నారీ।
2. విజ్ఞాన మహావిజ్ఞతమోస్తికోవా ? నార్యాపిశాచ్యానచ వంచితోయః।
3. కౌశృంఖలా ప్రాణామృతామ్ ? స్త్రీ।
4. విశ్వాసపాత్రం నకిమస్తి ? నారీ।
5. కింత ద్వివశం భాంతి సుధోపమం యత్ ? స్త్రీ।

అనగా (ప్రశ్న) నరకము యొక్క ముఖ్య ద్వారము ఏది ?

జ) స్త్రీ. (ప్ర.) జ్ఞాను లలో మహాజ్ఞాను లెవరు ? ఎవరినైతే వేశ్యా స్త్రీ మోసము చేయలేదో.

(ప్ర) ప్రాణులను బంధించే సంకెళ్ళు ఏవి ?

జ) స్త్రీ.

(ప్ర.) విశ్వాస యోగ్యులు కాని వారెవరు ?

జ) స్త్రీ.

(ప్ర) ఏ విషము మనకు అమృతము అని పిస్తుంది ?

జ) స్త్రీ.

ఇదీ స్త్రీ విషయంలో కుళ్ళిపోయిన భావన. ఇంత వివేచన తరువాత తేలేదేమంటే వైదిక ధర్మము యొక్క స్వరూపము ఎంత వికృతంగా మారినదో ? అందరి కన్నులు పరలోకంపై ఉన్నవి. ఈ లోకంలో ఏమిజరుగుతుంది ? దీనితో ఎవరికీ సంబంధం లేదా ? అట్లు కానిచో మేధాతిథి వ్రాసిన బృహత్ భాష్యంలో బలాత్కారము చేయబడి భ్రష్టమైన స్త్రీ మరియు బలవంతముగా ధర్మ భ్రష్టము చేయబడిన పురుషుల యొక్క శుద్ధి గురించి ఆలోచించిన బాగుండెడిది. ఎందుకనగా మేదాతిథి కాసిమ్ కంటే 100 సంవత్సరముల తరువాతి వాడు. అప్పుడు హిందూ సమాజములో ఘోరమైన సంకట స్థితి వ్యాపించి యుండెను. విజయ నగర సామ్రాజ్యము యొక్క మంత్రి గారి గ్రంథములలో అప్పటి పరిస్థితుల యొక్క వివేచన జరిగి యుండవలసినది.

ఋషి దయానందుల వారు తన దివ్య దృష్టితో ఈ పూర్తి రోగాన్ని పరీక్షించారు. వేదము మరియు శాస్త్రముల ఆధారంగా శుద్ధ సనాతన వైదిక ధర్మాన్ని నిరూపించారు. ఆ వేదిక ధర్మ నిరంతర ప్రచారము కొరకు ఆర్య సమాజాన్ని స్థాపించారు.

మృత ప్రాయమైన సనాతన ధర్మములో జీవము నింపుటకై ఋషి క్రింది ఉపాయ ములు చేసారు.

1. ఆ సమయంలో మతమతాంతరముల ప్రపంచంలో తర్కమునకు స్థానము లేకుండెను. మతములో బుద్ధికి, తర్కానికి స్థానము లేకుండెను. ఋషి ఉదహరించిన ప్రకారము యస్తర్కోణాను సందత్తే సధర్మ వేద నేతరః (మనుః) తర్కము లేకుండా ధర్మము తెలియబడదు.
2. వేదాదేశము ననుసరించి మనుష్య మాత్రు నకు వేదము చదివే అధికారము నిచ్చాడు.
3. స్త్రీ జాతి యొక్క పూర్ణ గౌరవ ప్రదమైన స్థానాన్ని ఇచ్చారు మరియు ఆమెను సంతానము యొక్క ప్రథమ గురువుగా గుర్తించారు.
4. జాతి వాదమును ఖండించి వర్ణ వ్యవస్థను పునరుద్ధరించారు.
5. మానవుని సర్వాంగీణ వికాసము కొరకు ఆశ్రమ ప్రణాళికను పునరుద్ధరించారు.
6. కల్పిత దేవీ దేవతల పూజను ఖండించి వాస్తవికమైన ఆరాధ్య ఈశ్వరుని స్వరూపాన్ని తెలిపారు.
7. సమస్త సత్య విద్యలకు మూలమైన వేదాల యొక్క శుద్ధి అర్థము దానిని అర్థము చేసుకొనుటకు అవసరమైన ప్రాచీన ప్రక్రియను ఉద్ధరించారు.
8. ప్రచలిత మత మతాంతరములను బాగా పరీక్షించి అందరూ వైదిక మతమును స్వీకరించాలని ప్రస్తావించారు.
9. విదేశీ దాస్యతను నిరసించి స్వరాజ్యము వైపు ప్రజలను ప్రేరేపించారు.
10. వ్యవసాయము మరియు భౌతిక సమృద్ధి కొరకు గోరక్షణ గురించి విశేష ప్రయత్నము చేశారు.
11. ఇతర మతములను అవలంబించిన వారిని శుద్ధి చేసి వైదిక ధర్మములో దీక్షితులగుటకు తలుపులు తెరిచారు.
12. నవీన వేదాంతులు చెప్తే సంసార మిథ్యత్వము (సంసారము మాయ) అనే కల్పనకు ఖండించి "ప్రపంచము సత్యమైనది. తన ఉదాత్త ఆచరణతో ఉత్తములు కావలెను మరియు ఈలోకములో ధార్మికులై పరలోక సాధనకు ప్రయత్నించాలి" అని ప్రబోధించారు.
13. బ్రహ్మ సమాజీకులు గుడ్డిగా పాశ్చాత్య దేశములను అనుకరించి మన ఋషులకు హీనమైన వారుగా భావించుటను ఖండించారు.

ఈ విధంగా సమాజములోని అన్ని లోటు పాట్లను సవరించి వేదోక్త ప్రపంచాన్ని నిర్మించుటకు స్వామి దయానందుల వారు ఆర్య సమాజమును స్థాపించారు.

# మృత్యువు నిశ్చితమా ? అనిశ్చితమా ?

హిందీ మూలం :
**స్వామి ఇంద్రవేశ్ జి**

తెలుగు అనువాదము :
**ఆచార్య అరవింద శాస్త్రి**

మృత్యువు ! మృత్యువు మనుష్యునకు ఎల్లప్పుడు ఒక సవాల్‌గా, ఒక ప్రశ్న చిహ్నంగా, ఒక విడివడని చిక్కు ముడి, ఒక సింధిగ్ధ స్థితిగా నిలిచి యున్నది. దీని యొక్క జవాబును తెలుసుకోవాలనే జిజ్ఞాస అతనికి ఎల్లప్పుడు ఉంది. నడుస్తూ-నడుస్తూ తింటూ తాగుతూ, మాట్లాడుతూ-మాట్లాడుతూ మనుష్యుడు ఉన్నట్టుండి సమాప్తమవడం ఎట్లా జరుగుతుంది ! కార్యకలాపాలు, అన్ని ఆలోచనలు ఏ విధంగా శూన్య మవుతాయి ? శూన్యత కూడా ఎలాగంటే తిరిగి శరీర కదలిక కూడా స్థంభించి పోతుంది. అన్ని బంధాలు, అనుబంధాలు, ధన-సంపదలు ఉన్నవి ఉన్నట్లుగా ఇక్కడే పడి ఉంటాయి. మరి వెళ్ళే వాని వెంట ఎవరు వెళ్తారు ?

**ధనాని భూమౌ పశ్వశ్చ గోష్ఠే,**
**భార్యా గృహద్వారే జనాః శ్మశానే ।**
**దేహశ్చితాయాం పరలోక మార్గే,**
**కర్మాను గోగచ్ఛతి జీవ ఏకః ॥**

ధనము భూమిపై పడి ఉంటుంది. పశువులు పశువుల కొట్టంలో కట్టి వేయబడి ఉంటాయి. భార్య ఇంటి తలుపు వరకు వెళ్తుంది. ప్రజలు శ్మశానము వరకు వెళ్తారు. శరీరము చితాగ్ని వరకే ఉంటుంది. జీవుని వెంట మాత్రము అతని మంచి-చెడుకర్మలు మాత్రమే వెళ్తాయి.

ఈశ్వరుడు మానవునికి జ్ఞాపకశక్తితో పాటు మరచి పోయే శక్తిని కూడా ఇచ్చాడు. మనుష్యునకు కఠోరమైన కష్టాలు వస్తాయి, భయంకర రోగాల పాలవుతాడు, కొద్ది సేపు అతడు వాటన్నిటినీ మరచి పోతాడు. కాని తన సురక్ష కొరకే పగలు-రాత్రి ఒక చోట పడి యుండుట లేక మృత్యువును మరచి పోవుటకు ముఖమును వేరొక వైపునకు తిప్పు కొనుట లేక ఈశ్వరుని మరచి పోవు శక్తిపైన ఆధారపడి యుండుటయే మృత్యు భయము నుండి తప్పించుకొనే ఉపాయమా ? ఘటనలు మరచి పోతాము కూడా, మరచి పోము కూడా మరచి పోకుంటే ఉపాయమేమిటి ?

వైదిక సిద్ధాంతము ననుసరించి మృత్యువు యొక్క అస్తిత్వమే లేదు. ఇదొక మిథ్యా ఆలోచన. మరచి పోతే పోయేది కాదది. కాని వాస్తవిక స్వరూపమును అర్థం చేసుకుంటే అది స్వయంగా సమసి పోతుంది. మృత్యువు యొక్క వాస్తవిక స్వరూపమును అర్థము చేసుకొనుటకు, మృత్యువు ఎవరికి కలుగుతుంది ? అనే విషయాన్ని గ్రహించాలి. మృత్యువు శరీరానికి కలుగుతుందా ? అనే విషయాన్ని గ్రహించాలి. మృత్యువు ఎవరికి కలుగు తుంది ? అనే విషయాన్ని గ్రహించాలి. మృత్యువు శరీరానికి కలుగుతుందా ? లేక ఆత్మకా ? దర్శనాలలో మనము శరీరము మరియు ఆత్మ అని రెండు తత్వాల గురించి చదువుతాము. శరీరముతో నేరుగా ఆత్మ స్వతంత్ర సత్తా కలిగి యున్నది. జన్మ శరీరా నికి కలుగుతుంది. మృత్యువు కూడా శరీరా నికే కలుగుతుంది. ఆత్మ కేవలము శరీరాన్ని ధరిస్తుంది.

ఆత్మకు మృత్యువు కలుగదు. కేవలము శరీరానికే కలుగుతుంది. ఇది కేవలము నోటి మాట కాదు. శరీరము చావడము, ఆత్మ అమరమగుటను ఈ ప్రపంచములో చూసిన వాళ్ళున్నారు. శరీరము నశించింది. నేను నశించ లేదు అని వారు అనుభవ పూర్వకముగా గ్రహించారు. భగత్ సింగ్ ఉరితాడు దగ్గరికి సమీపిస్తున్నప్పుడు అతని ముఖము ఉజ్వలముగా వెలిగి పోతుంది. అతని బరువు పెరిగింది. అతని లోపల ఉన్న ఏదో ఒక శక్తి అతనికి ఇలా స్ఫూర్తినిస్తుంది. "ఈ శరీరము ఉరికంబమెక్కు తుంది. ఆత్మ అమర మవుతుంది". రాంప్రసాద్ బిస్మిల్‌కు ఉరిశిక్ష వేసినపుడు అతడు నవ్వుతూ ఆ ఉరితాడును తన మెడలో వేసుకొని ఊయలూగాడు, ఇంకా వెళ్తూ వెళ్తూ ఏమని చెప్పాడంటే "నేను త్వరలోనే ఏదో ఒక దగ్గరి బంధువు ఇంట్లో జన్మించి తిరిగి ఈ భూమి పైకి వస్తాను". బిస్మిల్ యొక్క ఈ వచనాలు ఆత్మ యొక్క అమరత్వాన్ని సిద్ధింపజేస్తాయి. ఋషి దయానందునకు విషమివ్వబడింది. విషముతో రోమ రోమములో అగ్గి రాజుకుంది, కాని చనిపోతూ అతని ముఖముపై వెలిగే ఉజ్వల కాంతిని దర్శించి నాస్తిక గురుదత్తుడు ఆస్తికుడైనాడు. సోక్రటీస్‌కు తాగటానికి విష పాత్ర ఇవ్వబడింది. అతడు తాగేసాడు. మెల్ల మెల్లగా అతని శరీరంలో విషము వ్యాపించ సాగింది. శిష్యులను తన వద్దకు పిలుచుకొని అతడు ఈ విధంగా చెప్పాడు- "చూడండి ! నా కాళ్ళు చచ్చు బడ్డాయి, కాని నేను చావ లేదు, ఇప్పుడు నా మొండెము చచ్చుబడింది, కాని నేను చావలేదు, నా చేతులు చచ్చాయి, నేను చావలేదు. నా శరీరము చావబోతోంది కాని నేను చావను.

మొఘల్ వంశము యొక్క రాజు అక్బర్ యొక్క సైన్యం 1567లో చిత్తౌడ్‌పై దాడి చేశాయి. ఆ సమయంలో రాణాప్రతాప్ యొక్క తండ్రి ఉదయ్‌సింగ్ అక్కడి రాజుగా నుండెను. అతడు గాభరా చెంది చిత్తౌడ్‌ను రక్షించే కార్యాన్ని జైమల్ల మరియు ఫత్తా చేతిలో ఉంచి పారిపోయాడు. జైమల్ల, ఫత్తాతో పాటు ప్రాణాలకు తెగించి చిత్తౌడ్‌ఘడ్ వీరసైనికులు కాషాయపు తలపాగాలను ధరించి తమ భూమిని రక్షిస్తూ వీరమరణాన్ని పొందారు. కోటలో నున్న స్త్రీలందరూ సతీసహగమనము (జౌహర్) చేస్తూ భీకరమైన అగ్ని కొలలకు బలై మరణించారు.

ఈ శరీరము నష్టమైతే దానిలో ఉన్న చేతన శక్తి కూడా నశించి పోతుందనే వారు చెప్పేది సత్యము కాదు. మనుష్యుడు జీవితము లోకి ఎందుకు వచ్చాడు ? ఏమి ఇలాగే పై నుండి ఊడి పడ్డాడా ? "ఇలాగే ఊడి పడడం" అనే పేరుగల ఒక వస్తువు ఈ ప్రపంచంలో లేదు. ప్రతి వస్తువు ఒక లక్ష్యాన్ని పూర్తి చేయుటకు పుట్టినది. ఆ లక్ష్య పూర్తికై క్రియాశీలమై ఉన్నది. కుమ్మరి వాడు కుండ తయారు చేస్తాడు. కుండ పగలిపోతే కుమ్మరి వాడు చావడు. గడియారము యొక్క లోపలి భాగాలు చెడిపోయినచో గడియారము

తయారు చేసే వాడు చనిపోడు. కుండ పగిలిపోతే కుమ్మరి వరొక కుండను తయారు చేస్తాడు. ఒక గడియారము పనికి రాకుండా పోతే వేరే గడియారాన్ని సరి చేయడం మొదలు పెడతాడు. అదే విధంగా శరీరము మనలను విడిచి వెళ్ళి పోతే ఆత్మ వేరే శరీరాన్ని ధరించుకొంటుంది. కాబట్టి మృత్యువు యొక్క మారు పేరు రూపాంతరణము అనబడుతుంది.

ప్రపంచములో ఏ వస్తువైనా పూర్తిగా నాశనము కాదు. దాని రూపము మారి పోతూ ఉంటుంది. ఏ వస్తువైనా పూర్తిగా నష్టము కాదు, అది రూపాంతరము చెందుతుంది అనేది విజ్ఞానము యొక్క మూల సిద్ధాంతము. మేఘాల నుండి వర్షము పడుతుంది. అది పారుతూ నది రూపంగా మారుతుంది. నది సముద్రంలో కలుస్తుంది. సూర్యుని వేడి ద్వారా సముద్రపు నీరు ఆవిరిగా మారి తిరిగి మేఘాలు తయారవుతాయి. అవి తిరిగి వర్షిస్తాయి. ఈ ప్రక్రియలో వర్షపు బిందువులు నశించాయని చెప్తాము. నది ప్రవహించి సముద్రములో కలిసినప్పుడు నది సమాప్త మైనదని చెప్తాము. నదిలో బిందువులు ఇమిడి ఉన్నాయి. సముద్రములో నది ఇమిడి యున్నది. నష్టము ఏదీ కాదు. అన్నీ అలాగే ఉంటాయి కాని రూపాలు మారుతాయి. సరిగ్గా ఇదే విధంగా మనము ఏదైతే శరీరము నష్టమైనదని చెప్తామో అది మృత్యువు అనబడు తుంది. అంటే శరీర తత్వముల యొక్క రూపము మారుట అని అర్థము. శరీరము పంచతత్వములతో ఏర్పడినది. సమయము వచ్చినప్పుడు ఈ ఐదు తత్వములు-పృధివీ తత్వము మట్టిలో, జలీయ తత్వము నీటిలో, ఆగ్నేయ తత్వము అగ్నిలో వాయవీయ తత్వము గాలిలోకి వెళ్ళి పోతాయి. శరీరము పరమాణువుల సంయోగము చేత ఏర్పడినది. అందుకే మృత్యు సమయంలో పరమాణువుల సంయోగము విడిపోతూ ఉంటుంది. అనగా వియోగము జరుగుతుంది. పరమాణువులు నశించవు. చేతన తత్వము మాత్రము పరమా ణువుల కలయికతో ఏర్పడ లేదు. మృత్యు సమయంలో చేతనమునకు ఆత్మకు ఏమి జరుగుతుంది ? ఎప్పుడైతే శరీరమే నష్టము కానప్పుడు, అది కూడా పరమాణువుల రూపంలో స్థితమై ఉంటుందో ఈ దృష్టిలో పరమాణువుల రూపంలో శరీరము కూడా నిత్యమే. అది కూడా అమరమైనదే. అలాంట ప్పుడు చేతన తత్వమైన ఆత్మ గురించి చెప్ప వలసింది ఏమున్నది ? ఏ విధంగా శరీరము యొక్క రూపాంతరణము జరుగుతుందో ఆత్మ యొక్క రూపాంతరణము కూడా జరుగు తుంది. అది ఒక శరీరమును విడిచి ఇంకొక శరీరాన్ని ధరిస్తుంది. శరీర రూపాంతరణము "మృత్యువు" అనబడుతుంది. ఆత్మ యొక్క రూపాంతరణము "పునర్జన్మ" అనబడుతుంది.

అయినప్పటికీ ఒక బాలుడు చీకటిలోకి ప్రవేశించినప్పుడు ఎంత భయపడతాడో, మనుష్యుడు కూడా మృత్యువుతో అలాగే భయపడతాడు. మనుష్యుడు చావు భయంతో బ్రతుకుతూ ఉంటాడు. బహుశా ఏ భయము కూడా మృత్యువు కంటే ఎక్కువ భయంకరమైనది కాదు. అందుకే దీనిని "అభినివేశ-క్లేషము" అంటారు. మృత్యువు భయాన్ని జయిస్తే అతడు అన్ని భయాలపై విజయం సాధించినట్లే. ప్రతినిత్యము మన సమక్షములో జరిగే మృత్యువును చూస్తూ కూడా మన మృత్యువుపై మనకు నమ్మకం కలుగదు, మనము స్థిరంగా జీవించే ప్రయత్నము చేస్తాము. "శరీరమనే ఈ వస్తు 100 సంవత్సరాల ఆయువు గలది, కాని క్షణ మాత్రములో ఏమి జరుగుతుంది కూడా సూచన లేనిది". యక్షుడు యుధిష్ఠిరున్ని ఈ విధంగా ప్రశ్నిస్తాడు "ఎన్నిటికంటే గొప్ప ఆశ్చర్యమేమిటి" అని అడిగితే యుధిష్ఠిరుడు ఈ విధంగా జవాబిస్తాడు.

**అహన్యహని భూతాని**
**గచ్ఛంతియమమందిరమ్ ।**
**శేషాః స్థావరమిచ్ఛన్తి కిమాశ్చరమతః పరమ్॥**

ప్రతి దినము జీవుడు మృత్యువుకు బలియైతాడు. కాని మనుష్యుడు మాత్రము స్థిరత్వాని కోరుకొంటాడు. దీనికంటే మించిన ఆశ్చర్యమేముంది ?

మనుష్యుని శరీరము యొక్క అంతము ఏదో ఒక రోజు నిశ్చితముగా జరుగుతుంది. దీని నెవరూ ఆపలేరు. ఎలాగైతే వృక్షము నుండి రాలిపోయిన ఆకు తిరిగి కొమ్మకు అతుక్కోదో అదే విధంగా శరీరం నుండి విడిపోయిన ఆత్మ తిరిగి అదే శరీరంలోకి ప్రవేశించే దైవికమైన లేక మానుషికమైన ఎలాంటి విధి ప్రపంచములో లేదు. ఇదే ప్రపంచము యొక్క రీతి.

ఇక మృత్యువు నిశ్చితమా లేక అనిశ్చితమా ? అనే ప్రశ్న ఉదయిస్తుంది. మనుష్యుడు కర్మ చేయడంలో స్వతంత్రుడు. కర్మఫల మును పొందుటలో పరతంత్రుడు. మృత్యువు కర్మ కాదు. కర్మ ఫలము. ఈశ్వర వ్యవస్థను అనుసరించి యే అతని కర్మకు ఫలము లభిస్తుంది. ఎందుకనగా వ్యక్తి మరణించే కర్మ మాత్రము చేయగలుగుతాడు. కాని అతడు మరణిస్తాడనే విషయము నిశ్చితము కాదు. ఈశ్వరుని జ్ఞానములో మృత్యువు నిశ్చితము. ఈ నిశ్చితమైన మృత్యువుకు నిమిత్తములైన కారణ లేవైనా ఉండవచ్చు. రోగము, గాయము, యుద్ధము లేక వేరెవరైనా ప్రాణి నిమిత్త కారణము కావచ్చును.

పిల్లలు, యువకులు, వృద్ధులు మరియు గర్భములో ఉన్న శిశువులలో మృత్యువు అవశ్యము సంభవిస్తుంది.

"జీవనము-మృత్యువుల మధ్య ఒక శ్వాస దూరము మాత్రమే ఉన్నది. అది ఎప్పటి వరకు ఉంటుందో ఎప్పుడు పోతుందో ఎవరికీ అంతుపట్టదు". -మనుస్మృతి 5/106

జలముతో బాహ్య శుద్ధి, సత్యాచారముతో మనస్సు యొక్క శుద్ధి, జ్ఞానముతో బుద్ధి యొక్క శుద్ధి, విద్యా మరియు తపస్సుచే సమస్త ప్రాణుల శుద్ధి జరుగుతుంది.

ప్రతి వ్యక్తి ఐదు మహాశక్తులతో విభూషితుడై ఉంటాడు. 1) శారీరిక బలము Bodily strength) 2) ఇచ్ఛాశక్తి లేక మనోబలము (Will Power or Mental Strength), 3) వివేక శక్తి లేక బుద్ధి బలము (Power of discrimination or strength of intellect), 4) సంప్రేషణ శక్తి లేక వాగ్బలము (Power of speech or communicative strength) ఇంకా 5) ఆత్మశక్తి లేక ఆత్మబలము (Power of self or spiritual strength). ఈ శక్తులను

Date of Publication 2nd and 17th of every Month, Date of Posting 3rd and 18th of every Month
आर्य जीवन 18-01-2025 REGISTERED-REGD. No. D/RNP/HCD-783/2024-26 RNI No. 52990/93

# ఆర్య జీవన్

హిందీ-తెలుగు ద్విభాషా పక్ష పత్రిక
Editor : Sri Vithal Rao Arya, M.Sc., L.L.B., Sahityaratna.
Arya Pratinidhi Sabha A.P.-Telangana, Sultan Bazar, Hyderabad-500095.
Phone : 040-24753827, 24756983, Narendra Bhavan : 040-24760030.
Annual Subscription Rs. 250/- సంపాదకులు : విఠల్ రావు ఆర్య, ప్రధాన సభ

To,
*Editor*, Arya Sandesh
.5 Hanuman Road,
New Delhi-110001

# विनम्र श्रद्धांजलि



## !! महाशोक !! विनम्र श्रद्धांजलि ।

अत्यन्त दुख के साथ सूचित किया जाता है कि आचार्य दयासागर जी हमारे मध्य नही रहे । दयानन्द सेवा आश्रम थांदला मध्यप्रदेश के संचालक, कुशलगढ में आज ही सम्पन्न हुए सनातन धर्म रक्षा महासम्मेलन के यशस्वी, कुशल संयोजक आचार्य दयासागर जी का आज कार्यक्रम के पश्चात्‌ स्वास्थ्य बिगडा, कुशलगढ में होस्पीटल में ले गये, किन्तु स्वास्थ्य अधिक खराब होने के कारण डाक्टर ने बडे होस्पीटल में ले जाने के लिए रेफर किया, कुशलगढ से बांसवाडा के रास्ते में मध्य रात्रि में उनका देहान्त हो गया है । वे विगत कुछ दिनों से रुग्ण थे, आज सुबह भी डाक्टर ने उनको दवाई की बोटल आदि चढाई थी, उसके बाद ही वे का कार्यक्रम स्थल पर आये थे। आर्य प्रतिनिधि सभा की ओर से विनम्र श्रद्धांजलि।- **विट्ठल राव आर्य प्रधान, हरिकिशन वेदालंकर मंत्री सभा और समस्त अधिकारी गण**

आदि में पड़ जाता है । पारसियों की पवित्र पुस्तकों में वेद मन्त्रों या वेद के देवताओं का वर्णन है । इससे पता चलता है कि प्राचीन वैदिक संस्कृति के प्रभाव ईरान में पाए जाते थे । परन्तु साथ ही साथ इसका भी पता चलता है कि आवागमन का सम्बन्ध टूट-सा गया था । यदि उस काल में ईरान और भारत में वही सम्बन्ध होता जो महाभारत काल में जबकि ईरान के राजाओं ने महाभारत के युद्ध में भाग लिया था तो सम्भव है जर्तुश्त को नवीन धर्म चलाने की आवश्यकता न पड़ती । यह तो हुई भारत वर्ष के बाहर की बात ।

भारतवर्ष में भी वैदिक शिक्षा के स्थगित हो जाने से बहुत से धार्मिक परिवर्तन हुए । जिस प्रकार भारत के बाहरी लोगों ने अनेक प्रकार के दीपकों का आविष्कार किया भारतीय लोग भी इसी प्रकार के प्रयत्न करते रहे और एक वैदिक धर्म के सैकड़ों छोटे-छोटे सम्प्रदाय उत्पन्न हो गए । इस प्रकार वैदिक धर्म के पश्चात् धर्म की दो धाराएँ हो गई । एक भारत के बाहर और दूसरी भारतवर्ष मं । इनमें क्या भेद था ? इसी प्रशन पर विचार करना है ।

THE VIEWS & THE NEWS PUBLISHED IN THIS ISSUE MAY NOT NECESSARILY BE AGREEABLE TO THE EDITOR.
*Editor :* Sri Vithal Rao Arya E-mail : acharyavithal@gmail.com, Mobile : 09849560691.
సంపాదకులు : శ్రీ విఠల్ రావు ఆర్య, ప్రధాన సభ, ఆర్య ప్రతినిధి సభ ఆ.ప్ర.-తెలంగాణ, సుల్తాన్ బజార్, హైదరాబాద్-95. Ph : 040-24753827, Email : acharyavithal@gmail.com
**सम्पादक :** श्री विट्ठल राव आर्य, प्रधान सभा ने सभा की ओर से आकृति प्रिन्टर्स, चिक्कड़पल्ली में मुद्रित करवा कर प्रकाशित किया । Narendra Bhavan
**प्रबन्धक प्रकाशक :** श्री हरिकिशन वेदालंकार, मन्त्री सभा आर्य प्रतिनिधि सभा, आ.प्र.- तेलंगाना, सुल्तान बाज़ार, हैदराबाद-500 095. Ph : 040-24760030.